ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 08.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. హర్మూజ్ జలసంధి గుండా నౌకాలను అనుమతిస్తే ఇరాన్ తో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రూమప చెప్పారు.
2. అస్సాం, కేరళలో శాసనసభలకు రేపు ఎన్నికలు జరుగుతాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి లో ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది.
3. భారత రిజర్వ్ బ్యాంక్ ఈరోజు బ్యాంక్ వడ్డీ రేట్లకు సంబంధించిన తన ద్రవ్య సమీక్షా విధానాన్ని ప్రకటిస్తుంది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో గువాహటిలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ముంబై ఇండియన్స్‌ను 27 పరుగుల తేడాతో ఓడించింది. ఈరోజు ఢిల్లీ కాపిటల్స్ గుజరాత్ టైటాన్స్ తో ఢిల్లీ లో తలపడుతుంది.

**TRUMP - IRAN CEASEFIRE:**

ఇరాన్ తో రెండు వారాల కాల్పుల విరమణ ప్రతిపాదనకు తాను అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు, అయితే హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అనుమతి ఉండాలనే షరతు విధించారు. ఈ మేరకు సోషల్ మీడియా ట్రూత్ లో పోస్ట్ చేసిన ట్రంప్, రెండు దేశాలు "ద్వైపాక్షిక కాల్పుల విరమణ"కు అంగీకరించాలని పేర్కొన్నారు. అమెరికా ఇప్పటికే తన సైనిక లక్ష్యాలను సాధించిందని, ఈ వివాదం త్వరలోనే పరిష్కారమయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలనే తన డిమాండ్లకు ఇరాన్ అంగీకరించకపోతే, అక్కడి విద్యుత్ కేంద్రాలు వంతెనల వంటి కీలకమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటానని ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు, ఇరాన్‌పై

దాడులను నిలిపివేస్తే తాము కూడా కాల్పుల విరమణకు సిద్ధమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. రాబోయే రెండు వారాల పాటు హోర్ముజ్ జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. ఇరాన్ సాయుధ దళాల సమన్వయంతో సాంకేతిక పరిమితులను పరిగణనలోకి తీసుకుని ఈ ప్రక్రియ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నిన్న రాత్రి ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, ఒక పూర్తి నాగరికతే తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని, అది మళ్లీ తిరిగి రాదని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అయితే, డొనాల్డ్ ట్రంప్ షరతులతో కూడిన ఈ రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు భారీగా పడిపోయాయి. బ్రెంట్ క్రూడ్ ధర 5.8 శాతం తగ్గి బ్యారెల్‌కు 103.42 అమెరికన్ డాలర్ల వద్ద కొనసాగుతోంది.

NSD

**IRAN-ADVISORY**:

ఇరాన్‌లో వేగంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, ప్రస్తుతం అక్కడ ఉన్న భారతీయ పౌరులు ఎక్కడి వారక్కడే ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతూ ప్రయాణాలు జరపరాదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. ఇరాన్ లోపల లేదా సరిహద్దు ప్రాంతాలకు వెళ్లాలనుకునే వారు ఖచ్చితంగా టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని, వారి స్పష్టమైన మార్గదర్శకత్వం పొందిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అడ్వైజరీలో పేర్కొంది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడ ఉన్న భారతీయులకు కీలక సూచనలు చేస్తూ, రాబోయే 48 గంటల పాటు ఎక్కడి వారక్కడే ఉండాలని ఆదేశించింది. విద్యుత్ కేంద్రాలు, సైనిక స్థావరాలకు దూరంగా ఉండాలని, బహుళ అంతస్తుల భవనాల్లో పై అంతస్తుల్లో ఉండకూడదని కోరింది. ఇంట్లోనే ఉంటూ, హైవేలపై ప్రయాణించాల్సి వస్తే ఖచ్చితంగా ఎంబసీ అనుమతి తీసుకోవాలని సూచించింది. ఎంబసీ ఏర్పాటు చేసిన హోటళ్లలో ఉన్నవారు లోపలే ఉండాలని, అక్కడ ఉన్న ఎంబసీ బృందాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని తెలిపింది.

NSD

**KUWAIT – ADVISORY**:

కువైట్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ పౌరులను నివాసితులను రాత్రి సమయాల్లో ఇళ్లలోనే ఉండాలని కోరింది. ప్రజా భద్రతను నిర్ధారించడానికి అత్యవసర స్పందన చర్యలను బలోపేతం చేయడానికి చేపట్టిన ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. నివాసితులు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని కోరింది.

NSD

**MISRI-US VISIT**:

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈరోజు నుండి మూడు రోజుల పాటు అమెరికాలోని వాషింగ్టన్ డి.సి.లో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా, ఆయన అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారులతో వాణిజ్యం, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ ప్రపంచ పరిణామాల వంటి విస్తృత అంశాలపై చర్చలు జరపనున్నారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల పూర్తి స్థాయిని సమీక్షించడానికి, కీలక రంగాలలో కొనసాగుతున్న సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ పర్యటన ఒక అవకాశాన్ని కల్పిస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**GOVT – LPG:**

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ (LPG) పీఎన్‌జీ (PNG) సరఫరా సాధారణంగానే ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై నిన్న న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల విలేకరుల సమావేశంలో పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ... ఎక్కడా ఎల్‌పీజీ పంపిణీ కేంద్రాల్లో నిల్వలు ఖాళీ అయినట్లు నివేదికలు అందలేదని, అన్ని పెట్రోల్ బంకులు సాధారణంగానే నడుస్తున్నాయని, తగినంత పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. 5 కిలోల సిలిండర్ల విక్రయాలను ప్రోత్సహించడానికి వాటి అమ్మకాలను రెట్టింపు చేయాలని ప్రభుత్వం కొత్త ఉత్తర్వులను జారీ చేసిందని, ఫిబ్రవరిలో రోజుకు సగటున 77 వేలుగా

ఉన్న ఈ సిలిండర్ల విక్రయాలు ప్రస్తుతం లక్షకు చేరాయని వివరించారు.

బైట్ ... సుజాత శర్మ

అదేవిధంగా, నౌకాయాన జలమార్గాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్ మాట్లాడుతూ, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

**బైట్ ... ముఖేష్ మంగళ్**

NSD

## ASSAM-SILENCE PERIOD:

అస్సాంలో శాసనసభ ఎన్నికల ప్రచారం నిన్న సాయంత్రం ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నిశ్శబ్ద కాలం అమలులోకి వచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 126 అసెంబ్లీ నియోజకవర్గాలకు రేపు ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మొత్తం 722 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, అందులో 59 మంది మహిళలు ఉన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కూడా నిన్న సాయంత్రంతో ముగిసింది. కేరళలోని మొత్తం 140 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చిన్నపాటి ర్యాలీలు ప్రకటనలతో సందడి నెలకొంది. రాష్ట్ర పోలీసులతో పాటు అదనంగా మొత్తం 160 కేంద్ర పోలీసు బృందాలను మోహరించారు. పశ్చిమ బెంగాల్‌లో తమిళనాడులో ఎన్నికల ప్రచారం జరుగుతోంది

NSD

## ECI - POLL AGENTS:

రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం పోలింగ్ ఏజెంట్ల కూర్చునే ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి కొత్త మార్గదర్శకాలను జారీ చేయలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. పోలింగ్ రోజున వివిధ రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల లోపల కూర్చోనివ్వరని మీడియాలోని ఒక విభాగం ప్రచారం చేస్తున్న వార్తలను గమనించామని కమిషన్ పేర్కొంది. పోలింగ్ ఏజెంట్లకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న అన్ని మార్గదర్శకాలు ఎటువంటి మార్పు లేకుండా కొనసాగుతాయని ఎన్నికల సంస్థ స్పష్టం చేసింది.

NSD

## WB CEO – PRISONS:

పశ్చిమ బెంగాల్ లో జైళ్ల లోపల నుండి ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి జోక్యం కలగకుండా నిరోధించడానికి రాష్ట్రవ్యాప్త జైళ్లలో కఠినమైన నిఘా ఉంచాలని ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. అనధికారిక కమ్యూనికేషన్ లేదా రాజకీయ కార్యకలాపాల ప్రణాళికలను అడ్డుకోవడానికి క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని నిర్దేశించింది. భద్రతను కాపాడటానికి, అత్యవసర మానవీయ కారణాల దృష్ట్యా జిల్లా ఎన్నికల అధికారి నుండి లిఖితపూర్వక అనుమతి పొందిన సందర్భాల్లో తప్ప, పరోల్, ఫర్లో లేదా తాత్కాలిక విడుదలను మే 6 వరకు నిలిపివేసింది. జైలు అధికారులు ప్రతిరోజూ మొబైల్ జామర్లను తనిఖీ చేయాలని, ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించి జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని సూచించింది. మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, నగదు, మాదకద్రవ్యాలు లేదా ఇతర నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకోవడానికి తరచుగా సోదాలు నిర్వహించాలని ఆదేశించింది.

NSD

**RBI - MONETARY POLICY:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) తన ద్వైమాసిక ద్రవ్య విధాన ప్రకటనను (Monetary Policy Statement) ఈరోజు వెలువరించనుంది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి సమావేశంలో ద్రవ్య విధాన కమిటీ (MPC) తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ ఉదయం 10 గంటలకు ప్రకటించనున్నారు. ఆర్‌బీఐ గవర్నర్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ఎంపీసీ బృందం సోమవారం నుండి వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణ అంచనాలు మరియు వృద్ధి అంచనాల వంటి కీలక అంశాలపై చర్చిస్తోంది.

NSD

**REV. IPL 2026:**

ఐపీఎల్ క్రికెట్‌లో గౌహతిలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పై రాజస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్, 9 వికెట్లు కోల్పోయి కేవలం 123 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈరోజు ఢిల్లీ కాపిటల్స్ గుజరాత్

టైటాన్స్ తో ఢిల్లీ లో తలపడుతుంది.

NSD

**SHUKLA MP-II 08.04.2026**

**REV. TRUMP - IRAN CEASEFIRE**

US President Donald Trump says, he has agrees to a proposed two-week ceasefire between the US and Iran if shipping traffic is allowed to move through the Strait of Hormuz. In a social media post, Trump said that both sides should agree to a “two-sided ceasefire,” claiming the US has already achieved its military goals and that the conflict may be close to being resolved. Earlier, Trump warned Iran that he could target important infrastructure like power plants and bridges if Tehran did not agree to his demands, which include reopening the Strait of Hormuz. He had set a deadline for this decision for 5:30 AM Indian Standard Time today.

On the other side, Iranian Foreign Minister Abbas Araghchi also announced that Iran will agree to a ceasefire if attacks against Iran are halted. In a statement, he announced that for a period of two weeks, safe passage through the Strait of Hormuz will be possible. He said, this will take place via co-ordination with Iran's Armed Forces and with due consideration of technical limitations. Meanwhile, Iran's Supreme National Security Council claimed historic victory asserting the US accepted Tehran's 10-point plan.

Last night, Trump had issued a stark warning on a social media post that an entire civilization could be wiped out, never to return.

Global oil prices have fallen sharply and stock markets have jumped after US and Iran agreed a conditional two-week ceasefire deal. The price of benchmark Brent crude dropped below 100 US Dollar fell by about 15.9 percent to 92.30 US Dollar a barrel, while US-traded oil was almost 16.5 percent lower at 93.80 US Dollar.

According to media reports, US officials administration is now preparing for direct talks with Iran. The US delegation will likely be led by Vice President JD Vance. The objective is to finalise a framework for a long-term agreement. White House Press Secretary Karoline Leavitt acknowledged that discussions for face-to-face talks are underway. She clarified that the final announcement will come from the President or the White House.

**MAYUR/NET/0700**

**SHUKLA MP-I 08.04.2026**

**IRAN-ADVISORY**

In view of the rapidly evolving situation in Iran, Ministry of External Affairs has advised Indian nationals who are currently in Iran to stay put where they are, shelter in place and avoid further movements. In the advisory the Ministry said that any movement within Iran and to the border crossings of Iran may be considered only in close coordination with the Indian Embassy in Tehran and after obtaining explicit guidance of the Embassy. Meanwhile, Indian Embassy in Iran advised Indian nationals who are still in Iran must stay where they are for the next 48 hours. It has urged the citizens to avoid all electric, military installations and upper floors of multi-storey buildings, remaining indoors, and coordinating any highway movement strictly with the Embassy. It added that those who are in Embassy-hired hotels should stay put indoors while maintaining regular contact with on-site embassy teams. It has requested the Indian nationals to monitor official updates closely. The embassy can be contacted through Mobile Numbers **+989128109115, +989128109109, +989128109102 and +989932179359.** The email of the embassy is **cons.tehran@mea.gov.in.**

**CB/SAKLEN/0435**

**SHUKLA MP-II 08.04.2026**

**KUWAIT - ADVISORY**

Kuwait's Ministry of Interior has called on citizens and residents to remain indoors during overnight hours as part of precautionary measures aimed at ensuring public safety and strengthening emergency response. Residents have been urged to leave their homes only if absolutely necessary. The Ministry noted that the step is intended to support ongoing security operations, maintain stability, and safeguard the public amid the current situation.

**CB/Vinod Kumar/Dubai/MAIL/0421**

**SHUKLA MP-I 08.04.2026**

**MISRI-US VISIT**

Foreign Secretary Vikram Misri will be on a three day visit to Washington D.C. in the United States, beginning today. During his visit, Foreign Secretary will hold discussions with senior officials of the U.S. Administration on a wide range of issues, including trade, defence, science and technology, as well as regional and global developments of mutual

interest. The External Affairs Ministry said that this visit will provide an opportunity to review the full spectrum of India and U.S. bilateral relations and advance ongoing cooperation across key areas. The visit follows the External Affairs Minister's visit to Washington D.C. in February this year and is in keeping with the regular high-level exchanges between the two sides.

**CB/AKSHIT/0450**

**SHUKLA MP-I 08.04.2026**

**ECI - POLL AGENTS**

The Election Commission has clarified that no new guideline has been issued regarding the seating arrangement of polling agents for the upcoming Assembly Elections 2026. The Commission has taken note of certain messages being circulated by a section of the media claiming that polling agents of different political parties will not be allowed to sit inside polling booths on the day of polling. The poll body said that all existing guidelines concerning polling agents will continue to remain in force without any change.

**CB/SHIVANG/0410**

**SHUKLA MP-I 08.04.2026**

**WB CEO - PRISONS**

The Chief Electoral Officer of West Bengal has ordered strict surveillance across state prisons and correctional homes to prevent any interference in the election process from within jail premises. The directive mandates regular and surprise searches to thwart unauthorized communication or the planning of political activities. To maintain security, the granting of parole, furlough, or temporary release has been suspended until May 6, except in extreme humanitarian cases requiring written permission from the District Election Officer. Jail authorities must conduct daily checks on mobile jammers and immediately repair any technical faults while informing the district administration. Frequent searches are required to seize mobile phones, SIM cards, cash, drugs, or other contraband. The guidelines emphasize joint preventive measures between jail officials and the district administration, including strict monitoring of visitors, segregation of high-risk inmates, and close coordination with District Magistrates and Superintendents of Police. The Election Commission has warned that any negligence in maintaining neutrality and security will not be tolerated, requiring all departments to submit regular compliance reports.

CB/**KALYAN**

**LAHA/KOLKATA/MAIL/0419**
**SHUKLA MP-I 08.04.2026**

**RBI - MONETARY POLICY**

The Reserve Bank of India (RBI) will announce its bi-monthly Monetary Policy Statement today. RBI Governor Sanjay Malhotra will announce the decisions taken by the Monetary Policy Committee (MPC) in its first meeting of the financial year 2026-27 at 10 this morning. Led by the RBI Governor, the six-member MPC are deliberating on key aspects such as interest rates, inflation outlook, and growth projections since Monday. According to experts, RBI is likely to keep the benchmark policy repo rate unchanged at 5.25 per cent in the April monetary policy review meeting, as the West Asia crisis is likely to push up inflation.

**NET/0527**

**SJA NP-II 07-04-2026**
**REV. IPL 2026**

In IPL cricket, Rajasthan Royals (RR) defeated Mumbai Indians (MI) by 27 runs at the Barsapara Cricket Stadium in Guwahati. Chasing a target of 151 runs set by RR, Mumbai Indians could manage to score 123 runs losing 9 wickets. RR made 150 runs with the loss of 3 wickets in 11 overs. Mumbai Indians skipper Hardik Pandya won the toss and opted to bowl first against Riyan Parag's Rajasthan Royals in Guwahati. The match was delayed due to wet outfield. It was 11 overs game due to rains.

**<><>SJA/PTI/0043 HRS**